గిరిజనులకు తప్పని తాగునీటికష్టాలు

వానకాలంలోనూ గిరిజనులకు నీటి కష్టాలు తప్పలేదు. పది హేను రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం మెడుకుంద్యా తండాలోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కిలో మీటరు దూరంలోని చెరువు నుంచి తాగేందుకు నీటిని తెచ్చుకుంటున్నారు. చెరువు నీటిని వాడటం వల్ల పిల్ల లకు వాంతులు, విరేచనాలు, విషజ్వరాలు సోకుతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు.
– వట్‌పల్లి

పట్టాల మధ్యలో మృత్యుంజయురాలు

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండ లంలోని ఓ తండాకు చెందిన గిరిజన మహిళ ఆదివారం సాయంత్రం పనులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నది. నవంద్గి (బషీరాబాద్) రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా.. వేగంగా గూడ్స్ రైలు దూసుకొచ్చింది. దీంతో గమనించిన ఆమె ధైర్యం చేసి పట్టాల మధ్యలో పడుకున్నది. రైలు వెళ్లిపోయాక పైకి లేచింది. దీంతో అక్కడ ఉన్న వారు ఆమె ధైర్యాన్ని మెచ్చుకున్నారు.
– బషీరాబాద్

మాట్లాడుతున్న బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెంచాలి

బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

చిక్కడపల్లి, ఆగస్టు 25 : మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.వెయ్యి వేతనం 3వేలకు పెంచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో వంట కార్మికులకు 10వేలు ఇస్తామని మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న రేవంత్‌రెడ్డి అమలుచేయకుండా మోసగించారని మండిపడ్డారు. ధర్నాకు మల్కాజిగిరి ఎంపీ ఈటల మద్దతు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు హన్మాండ్లుచారి, ప్రధాన కార్యదర్శి బాబాయి, భారతి, సంతోష, మంజుల, శేషన్న పాల్గొన్నారు.

మున్నూరుకాపుల మౌనదీక్ష

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి జనాభా ప్రతిపాదికన తమకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని మున్నూరు కాపు కుల స్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలకేంద్రంలోని మున్నూరుకాపు సంఘ భవనంలో ఆదివారం మౌనదీక్ష చేపట్టారు.
– మద్నూర్

డెంగ్యూతో యువకుడి మృతి

విషజ్వరంతో చిన్నారి..

రామారెడ్డి/కొత్తగూడ, ఆగస్టు 25: రాష్ట్రంలో డెంగ్యూ, విషజ్వరాల బారిన పడి ప్రజలు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. ఆదివారం డెంగ్యూతో యువకుడు, విషజ్వరంతో చిన్నారి మృతిచెందారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌కు చెందిన చిలుక నరేశ్(28) ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అతడికి మూడ్రోజుల క్రితం జ్వరం రావడంతో కామారెడ్డిలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్చారు. పరిస్థితి విషమించగా హైదరాబాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం హనుమాన్‌తండాకు చెందిన భూక్యా రాజేందర్–సంధ్య దంపతుల కూతురు రూప(18 నెలలు)కు ఐదురోజుల క్రితం జ్వరం రావడంతో నర్సంపేటలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుండగా మృతి చెందింది.

అమెరికాలో సూర్యాపేట జిల్లా వాసి మృతి

సూర్యాపేట, ఆగస్టు 25(ఆత్మకూర్.ఎస్) : సూర్యాపేట జిల్లా ఆత్మకూర్.ఎస్ మండలం పాతర్లపహాడ్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ (39) అమెరికాలోని స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ప్రవీణ్ ఐదేండ్ల క్రితం టీచర్‌గా అమెరికా వెళ్లాడు. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 8 గంటలకు ప్రవీణ్‌కుమార్ సమీపంలోని స్విమ్మింగ్ పూల్‌కు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో మునిగి మృతి చెందినట్టు అతడి భార్య కుటుంబ సభ్యులకు తెలిపింది.

నల్లగొండ దవాఖానలో మరో దారుణం

- డాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రసవంలోనే శిశువు మృతి!
- ప్రైవేట్‌కు తరలిస్తుండగా అడ్డగించి ప్రసవం చేసిన వైద్యులు
- డాక్టర్లు, నర్సుల నిర్లక్ష్యమేనంటూ బాధితుల ఆందోళన
- కుర్చీలో గర్భిణి ప్రసవం ఘటన మరువక ముందే..

మీడియాతో మాట్లాడుతున్న బాధితురాలు శ్రీలత భర్త రాజు

రామగిరి, ఆగస్టు 25 : నల్లగొండ జిల్లా కేంద్ర దవాఖానలో మరో దారుణ ఘటన చోటుచేసుకున్నది. కుర్చీలో గర్భిణి ప్రసవం జరిగిన విషయం మరువకముందే వైద్యులు, సిబ్బంది నిర్వాకంతో మరో మహిళ గర్భంలోనే శిశువు మృతిచెందింది. శ్రీలత భర్త రాజు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండలం గారకుంట పాలేనికి చెందిన చెరుకుపల్లి శ్రీలతను ప్రసవం కోసం కుటుంబ సభ్యులు శుక్రవారం నల్లగొండలోని మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తీసుకొచ్చారు. శనివారం సాయంత్రం 6 గంటల వరకు వైద్యులు పట్టించుకోకపోవడంతో ఆందోళన చెందిన బాధితులు ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్తుండగా సిబ్బంది, డ్యూటీ డాక్టర్ అడ్డగించారు. హడావిడిగా రాత్రి ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తుండగానే మగ శిశువు గర్భంలోనే మృతిచెందింది. సకాలంలో వైద్యం అందకపోవడంతోనే శిశువు చనిపోయినట్టు బాధితులు ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. శిశువు శరీరంపై గాయాలున్నాయని, వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందినట్టు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. గురువారం ఇదే దవాఖానలో 'కుర్చీలోనే ప్రసవం' ఘటనకు సంబంధించి అదనపు కలెక్టర్ పూర్ణచందర్ సంబంధిత డాక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దాంతో శనివారం డాక్టర్లు మూకుమ్మడిగా సెలవులు పెట్టడంతో వైద్య సేవలు కొనసాగలేదు. ఈ క్రమంలోనే శ్రీలత మాతాశిశు సంరక్షణ కేంద్రానికి రావడం.. సరైన సమయంలో వైద్యం అందక పోవడం, ఆపరేషన్ చేస్తున్న క్రమంలో శిశువు మృతి చెందడంతో ఈ దవాఖాన పేరు మరోమారు చర్చల్లోకి ఎక్కింది. రాత్రి నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, దవాఖాన ఎదుట ధర్నాకు దిగారు.

బాలికపై బాలుడి లైంగికదాడి

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 25 : 16 ఏండ్ల బాలుడు.. 13ఏండ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన కుమ్రంభీం జిల్లా కేంద్రంలో ఆదివారం ఆలస్యంగా వెలుగుచూసింది. డీఎస్పీ సదయ్య కథనం ప్రకారం.. ఆసిఫాబాద్‌కు చెందిన ఓ బాలుడు మత్తు పదార్థాలకు బానిసయ్యాడు. ఈ క్రమంలో ఓ బాలికతో స్నేహం చేసి ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. ఇటీవల వీడియోకాల్ చేసి నగ్నంగా కన్పిస్తూ మాట్లాడాలని కోరాడు. మొదట ఒప్పుకోని ఆ బాలిక తర్వాత అంగీకరించింది. ఆమె ఫోన్‌లో నగ్నంగా కన్పించేలా స్క్రీన్ షాట్స్ తీశాడు. తరువాత ఆ ఫొటోలు చూపించి బ్లాక్‌మెయిల్ చేసి లైంగికదాడి చేశాడు. విషయం తెలుసుకున్న బాలిక తండ్రి 23న పోలీసులకు ఫిర్యాదు చేయగా, అతడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్, ఇన్‌చార్జి జువెనైల్ జస్టిస్ బోర్డు ఆసిఫాబాద్ కోర్టు ఎదుట హాజరుపర్చారు.

నేత్రదానం@ఓదెల

- ఒక్కగ్రామంలోనే 200మంది నేత్రాలు దానం
- అత్యధికంగా డొనేట్ చేయడంతో రాష్ట్రంలోనే టాప్
- నేటి నుంచి జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు

కండ్లు దానంచేసిన వారి కుటుంబ సభ్యులను అభినందిస్తున్న సదాశయ ఫౌండేషన్ సభ్యులు

ఓదెల, ఆగస్టు 25: మండల కేంద్రం నేత్రదానాలకు నిలయంగా మారింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఒక గ్రామంలో 200మంది నేత్రాలను దానం చేయడంతో ఆదర్శంగా నిలుస్తున్నది. ప్రస్తుతం దేశంలో తెలంగాణ, రాష్ట్రంలో ఓదెల నేత్రదానాల్లో టాప్ స్థానాన్ని దక్కించుకున్నది. ఓదెల గ్రామంలో 2015 లో సదాశయ ఫౌండేషన్ ముందుగా నేత్రదానానికి శ్రీకారం చుట్టింది. అక్కడితో ఆగిపోకుండా అవయవదానం, నేత్రదానంపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నది. గ్రామంలో ఎవరైనా చనిపోతే, వారి ఇంటికెళ్లి కుటుంబ సభ్యులకు నేత్రదానం గురించి వివరిస్తుంది. ఇప్పుడు ఓదెలలో ఎవరు చనిపోయిన మొదటగా సదాశయ ఫౌండేషన్ సభ్యులకు సమాచారం అందించి నేత్రదానం చేస్తున్నారు. అలాగే నేత్రదానం చేసి దశదినకర్మ రోజు సదాశయ ఫౌండేషన్ తరపున సంస్మరణ సభ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సభకు వివిధ ప్రాంతాల నుంచి బంధుమిత్రులకు నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్నారు. మృతుల కుటుంబ సభ్యులను సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందజేసి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ఓదెల, అబ్బిడిపల్లి గ్రామ పంచాయతీలో ఎవరూ చనిపోయిన నేత్రదానం చేసే విధంగా తీర్మానాలను చేయడం విశేషం.

ప్రతిఒక్కరూ ముందుకురావాలి

సర్వేంద్రియానం.. నయనం ప్రధానం.. అన్నారు పెద్దలు. కళ్లు లేకపోతే ఈ ప్రపంచాన్నే చూడలేము. కంటిచూపు కోసం ఎందరో ఎదురు చూస్తున్నారు. వారికి కండ్లు దానం చేయడానికి ప్రతిఒక్కరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు టీ శ్రవణ్‌కుమార్, కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి, జిల్లా అధ్యక్షుడు మేర్గు భీష్మాచారి జిల్లాలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. సదాశయ ఫౌండేషన్ సేవలను పలువురు కొనియాడుతున్నారు.

నేత్రదానం ఎవరు చేయాలి..

నేత్రదానం చేయడానికి వయసుకు పరిమితులేవు. కళ్లజోడు పెట్టుకునేవారు, అధిక బ్లడ్ ప్రెషర్, మధుమేహం, ఉబ్బసం వ్యాధులతో ఉన్నవారు కంటి శుక్లాను (కెటరాక్టు) ఆపరేషన్ చేయించుకున్న వారు సైతం నేత్రదానం చేయవచ్చు. అయితే వ్యక్తి మరణించిన ఆరు గంటల లోపు నేత్రాలను తీయాలి. సకాలంలో నేత్రాలు దానం జరిగేలా చూడాలి. కంటి బ్యాంక్ డాక్టర్ గాని, శిక్షణ పొందిన టెక్నీషియన్ మాత్రమే స్టెరైల్ పద్ధతి ద్వారా కార్నియాను బయటికి తీస్తారు.

కండ్లు సేకరిస్తున్న టెక్నీషియన్

అవగాహన కల్పిస్తున్నాం..

నేత్రదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడానికి మా సంస్థ ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. మరణించిన తర్వాత కళ్లు వృథాగా మట్టిలో కలిసిపోవడం కంటే.. ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించవచ్చని తెలియజేయడంతో చాలా వరకు ముందుకు వస్తున్నారు. ఓదెలలో ఎవరూ చనిపోయిన కండ్లను దానం చేసే సంప్రదాయం ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్నది. అందుకే ఓదెలలో ఇప్పుడు 200 కళ్ల దానంతో రాష్ట్రంలోనే నంబర్‌వన్‌గా నిలిచాం. ఇక్కడి ప్రజల చైతన్యం అభినందనీయం.

– మేర్గు భీష్మాచారి,
సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు

అధిక వర్షాలతో పంటలు జాగ్రత్త

అధిక వర్షాలతో నీటమునిగిన మక్క చేను

- సస్యరక్షణ చర్యలు పాటించాలని సూచన

కాళ్వశ్రీరాంపూర్, ఆగస్టు 25: ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో చేన్లలో నీళ్లు నిలువడంతో పంటలను కాపాడుకోవడానికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో నాగార్జున రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. పత్తి, కంది, మక్కజొన్న చేన్లలో నిలిచిన నీటిని కాలువల ద్వారా బయటకు పంపాలని సూచించారు. అధిక వర్షాలు, మబ్బుపట్టిన వాతావరణంతో పత్తి పంటలకు తెగుళ్లు వ్యాపించే అవకాశం ఉందన్నారు. కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రాములు, లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. వర్షాలు తగ్గాక ఎకరాకు 30కిలోల యూరియా, 10కిలోల పొటాష్ వేసుకోవాలన్నారు. నీరు ఎక్కువ ఉండి ఎరువులు వేయలేని పరిస్థితుల్లో ఎన్‌పీకే 19:19:19 లేదా 13.0.45 లీటరు నీటికి ఐదు గ్రాములు కలుపుకొని పిచికారీ చేయాలన్నారు. కంది పంటలో ఎండు తెగులును సోకకుండా ముందు జాగ్రత్తగా లీటరు నీటికి 3గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ కలిపి పిచికారీ చేయాలన్నారు. పూర్తిగా పంట దెబ్బతింటే స్వల్పకాలిక రకాలైన (పీఆర్‌జీ–100, పీఆర్‌జీ–176) కంది రకాలు లేదా, పెసర్లు, మినుములు వేసుకోవాలని సూచించారు. అలాగే పత్తిలో కలుపు నివారణకు పైరిథయోబ్యాక్ పోడియం 6శాతం+క్విజలోఫాస్ ఇథైల్ 4శాతం ఎంతఈసీ మందును 200లీటర్ల నీటిలో 400ఎంఎల్ కలుపుకొని పిచికారీ చేసుకోవాలని సూచించారు.

మద్యానికి బానిసై బలవన్మరణం

కమాన్‌పూర్, ఆగస్టు 25 : మండలం లోని జూలపల్లికి చెందిన కొయ్యడ కుమార్ (36) చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. 20 రోజుల క్రితం కుమార్ మద్యం తాగి వచ్చి ఇంట్లో భార్య రజితతో గొడవపడ్డాడు. అదే రోజు ఆమె ఇద్దరు కుమార్తెలను తీసుకుని రామగిరి మండలం కల్వచర్లలోని పుట్టింటికి వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యం మత్తులో కుమార్ ఏదో గుర్తు తెలియని మందుతాగి ఆత్మహత్యకు ప్రయత్నించి, ఇంటి ముందు వాంతులు చేసుకున్నాడు. గమనించిన స్థానికులు 108లో పెద్దపల్లి దవాఖానకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసిన అనంతరం వైద్యుల సూచన మేరకు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ వైద్యశాల కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కుమార్ గతం లో ఆత్మహత్యకు యత్నించగా కుటుంబ సభ్యులు చికిత్స చేయించారు. మృతునికి భార్య రజిత, కూతుర్లు శ్రీనిధి, నిత్య ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొట్టె ప్రసాద్ తెలిపారు.

యువకుడి మృతి

ప్రశాంత్ (ఫైల్)

ధర్మారం,ఆగస్టు25: నంది మేడారం గ్రామానికి చెందిన నేరెళ్ల ప్రశాంత్ (26) విష జ్వరంతో మరణించాడు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కారు డ్రైవింగ్ చేసుకుంటూ జీవనం గడిపే ప్రశాంత్‌కు వారం క్రితం జ్వరం రావడంతో ధర్మారంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందాడు. ఈ క్రమంలో ప్రశాంత్ మరింత అస్వస్థతకు గురికావడంతో శనివారం ధర్మారంలో రక్తపరీక్షలు చేయించగా రక్తకణాల సంఖ్య తగ్గినట్లు తేలింది. చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. ప్రశాంత్ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. తండ్రి నేరెళ్ల పెద్ద లచ్చయ్య కొన్నేళ్ల క్రితమే మరణించాడు. ప్రశాంత్ కొద్ది రోజుల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. తల్లి, సోదరుడు ఉన్నారు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు.

ఎన్‌సీపీలో చేరిక

గోదారిఖని/కోల్‌సిటీ, ఆగస్టు 25: స్థానిక ఎన్‌సీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం 46వ డివిజన్ కాకతీయ నగర్‌కు చెందిన యువకులు పార్టీలో చేరారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ ముఖ్యతిథిగా హాజరై కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేయాలన్న ఆలోచనతో యువకులు తమ పార్టీలో చేరడం శుభ సూచికమన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, ముజాహిద్ పాల్గొనగా, చేరిన వారిలో మొలుగూరి మహేశ్, అక్షయ్, మనోజ్, ఆరెపల్లి కౌశిక్, యూసుఫ్, రమేశ్, దుర్గం సంజయ్ తదితరులు ఉన్నారు.

అడుగడుగునా గుంతలు..వెళ్లేదెలా?

జూలపల్లి–వడ్కాపూర్ గ్రామాల మధ్య రోడ్డుపై పడిన గుంతలు

జూలపల్లి–కాచాపూర్ గ్రామాల మధ్య తారురోడ్డుపై అడుగడుగునా గుంతలు పడ్డాయి. ఎక్కడికక్కడ కంకర తేలింది. చిన్నపాటి వర్షానికి కూడా రహదారిపై ఉన్న గుంతల్లో నీరు నిలిచి రాకపోకలు సాగించే సమయంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దశాబ్ద కాలంగా రోడ్డుపై పగులు పడి పూర్తిగా చెడిపోయింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు ₹19.20 కోట్లు మంజూరు చేసింది. కాంట్రాక్టర్ పనుల్లో జాప్యం చేయడంతో రాకపోకలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. గుంతలు తప్పించుకుంటూ వాహనాలు నడిపి ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

- జూలపల్లి, ఆగస్టు 25

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC కంటీజ ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి
PRASAD'S ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రలమాల్ - పంజాగుట్ట
PVR ఇనిఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్
PVR పీవిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
SVC శివశక్తి ఎ/సి - కాప్రా
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
Cinepolis సుధ - శాలిబండ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX ఫస్ట్‌నెక్స్ట్ మాల్ - కూడాగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
PRISM మాల్ - గచ్చిబౌలి
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడీఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ - మియాపూర్
AMB ఎఎంఆర్ - మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
SVC శ్రీలక్ష్మీ & ఇంద్రజారేంద్ర - కర్ణస్‌మాడ్
తారకరామ - కాచిగూడ
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
ASIAN సినీఫ్లైట్ ఎ/సి - కొంపల్లి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
AMB ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MATTUPLEX విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
JP జెపి ఎ/సి - చందానగర్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
ముక్తాసెన్సేషన్ - ఖైరతాబాద్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
వైజయంతి ఎ/సి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అలంకార్ - లంగర్‌హౌస్
విజేత 70 ఎ/సి - బోరబండ
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ ఎ/సి - బాలాపూర్
VLS శ్రీదేవి - చిలకలగూడ
ముక్తా 35 ఎ/సి - అబిడ్స్
సాయిపూజ - సూరారం
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
స్వప్న ఎ/సి - కాటేదాన్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
గణేష్ ఎ/సి - శంషాబాద్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్

వరంగల్ జిల్లా
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
పీవిఆర్‌యస్2 - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
SVC మాతృకామందిర్ - మహబూబాబాద్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
భవాని ఎ/సి - కాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
జయ డీలక్స్ ఎ/సి - పరకాల
ASIAN రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
నిజామాబాద్ జిల్లా
లలిత మహల్ - నిజామాబాద్
గీతా ఉప్పాప్రసాద్ - నిజామాబాద్
పీవిఆర్ వేణు - నిజామాబాద్
పీవిఆర్ సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ
మహబూబ్‌నగర్ జిల్లా
AMB తిరుమల - మహబూబ్‌నగర్
ASIAN శ్రీనివాస - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం ఎ/సి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజ
SVC వెంకటేశ్వర - ఆమన్‌గల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
రాఘవేంద్ర ఎ/సి - మక్తల్
నల్గొండ జిల్లా
SVC సంటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర ఎ/సి - మిర్యాలగూడ
సత్య ఎ/సి - సూర్యాపేట్
తిరుమల మల్టీప్లెక్స్ - సూర్యాపేట్
ASIAN శ్రీనివాస - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
పద్మంధర ఎ/సి - భువనగిరి
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ ఎ/సి - దేవరకొండ
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
మహేష్ ఎ/సి - చిట్యాల్
ఆదిలాబాద్ జిల్లా
సంటరాజ్ 70 - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
ASIAN శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
మహాసంధి ఎ/సి - లక్షెట్టిపేట
రాఘవేంద్ర ఎ/సి - జన్నారం
మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
ASIAN బాలాజీ ఎ/సి - సిద్దిపేట్
ఎస్ సినిమాస్ (సితార) - సంగారెడ్డి
జ్యోతి ఎ/సి - సదాశివపేట్
ASIAN మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ 70 ఎ/సి - గజ్వేల్
సాయిడీలక్స్ ఎ/సి - నర్సాపూర్
రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
SVC శ్రీతిరుమల - తాండూర్
శ్రీభవాని ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ల
రాయచూరు జిల్లా
పద్మనాభ ఎ/సి - రాయచూరు
మిరజ్ సినిమాస్ - రాయచూరు
కనకదుర్గ ఎ/సి - గంగావతి
కొడాలిసంగమేశ్వర - సింధనూరు
అపర్ణ 70 ఎ/